# వారఫలాలు

**మేషరాశి:** ఉన్నతాధికారులకు ప్రతి చిన్న విషయానికి సంజాయిషీ చెప్పుకొనవలసి రావడం చికాకు కలిగిస్తుంది. సంతాన, కుటుంబ పురోభివృద్ధి బాగుంటుంది. మాసాంతంలో శుభకార్యాలు నిర్విఘ్నంగా పూర్తి చేయగలుగుతారు. వృత్తి వ్యాపారాలలో చెప్పుకోదగిన మార్పులుండవు. సెల్ఫ్ డ్రైవింగ్‌పట్ల జాగ్రత్త వహించండి. నిత్యం శ్రీ గణపతి ప్రార్థన చేయండి మంచి జరుగుతుంది.

**వృషభం:** అనేకాంశాలు అనుకూలంగా ఉంటాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి. కుటుంబంలో ఐకమత్యత ఆహ్లాదకర వాతావరణానికి దోహదం చేస్తుంది. విలువైన వస్తు, వస్త్ర ఆభరణాలు కొనుగోలు చేస్తారు. వాటి భద్రత విషయంలో తగు జాగ్రత్తలు పాటించడం చెప్పదగినవి. ఆర్థికాభివృద్ధి బాగుంటుంది. విదేశీయాన ప్రయత్నాలు ఫలిస్తాయి. సంతాన విద్య విషయమై కొన్ని కఠినమైన నిర్ణయాలు చేస్తారు నిత్య ం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ప్రార్థన చేయండి మంచి జరుగుతుంది.

**మిథునం:** ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వలన మనోప్రశాంతత పొందుతారు. గతంలో మీరిచ్చిన మాట నిలబెట్టుకోవడానికి విశేషంగా శ్రమించి సానుకూల ఫలితాలు సాధిస్తారు. వృత్తిలో ఓర్పు అవసరం అవుతుంది. సెక్యులేషన్‌కు దూరంగా ఉండండి. వ్యాపారాలలో లాభాలు చేతికందకపోయినా రొటేషన్‌ల రూపంలో ఉంటాయి. బంధుమిత్రుల సహాయసహకారాలు అందుకుంటారు. మీ ప్రమేయం లేకుండానే వివాదాలలోకి లాగబడే సూచనలున్నాయి. జాగ్రత్త వహించండి. ఆర్థికంగా బాగానే ఉంటుంది. నిత్యం లక్ష్మీతామర వత్తులు అష్టమూలికా తైలంతో కలిపి దీపారాధన చేయటం చెప్పదగినది.

**కర్కాటకం:** ఈ రాశి వారికి ఈ మాసం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. గతంలో కన్నా నిర్వహించే కార్యక్రమాలలో పురోభివృద్ధి బాగుంటుంది. మోకాళ్ళ నొప్పులు, కీళ్ళ నొప్పులు రాకుండా జాగ్రత్తలు తీసుకోండి. దీర్ఘకాలిక ప్రణాళికలకు పునాదులు వేస్తారు. అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఆర్థికాభివృద్ధి బాగుంటుంది. ఋణాలు చాలా వరకు తీరుస్తారు. మిత్రులు, శ్రేయోభిలాషులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో మెలకువలు అవసరమవుతాయి. మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండండి. కుటుంబంలో ఐకమత్యత బాగుంటుంది. సుదూర ప్రాంత ప్రయాణాలలో నూతన వ్యక్తుల కలయిక మిత్రత్వానికి దారితీస్తుంది.

**సింహం:** ఎంతగానో శ్రమిస్తారు. శ్రమకు తగినంత కాకపోయినా.... అనుకూల ఫలితాలు సాధిస్తారు. కార్యాలయంలో ఉన్నతాధికారుల మెప్పు పొందుతారు. వ్యాపారంలో మెలకువలు అవసరమవుతాయి. ఓర్పు, నేర్పులతో కార్యసాధన చేయండి. సంతాన విద్యాభివృద్ధి బాగుంటుంది. రావాలసిన బకాయీలు సకాలంలో అందక పోగా మీరు చెల్లించవలసిన ఋణాలకై వత్తిడి అధికమవుతుంది. ప్రతినిత్యం శనీ శ్వ రుని స్తోత్రం పఠించండి.

**కన్య:** స్నేహితులకు సహాయపడతారు. మితిమీరిన నిగూఢత్వము పనికిరాదని గుర్తించండి. శుభకార్యాలలో, సంఘసేవా కార్యక్రమాలలో కేంద్రబిందువవుతారు. కీలకమైన విషయాలలో సాంకేతిక లోపాల వల్ల జాప్యం జరిగే సూచనలున్నాయి. కుటుంబ సభ్యుల అండదండలు కూడా అందుకుంరు. ఆర్థిక పరిస్థితి సానుకూలంగా



ఉంటుంది. వృత్తి, ఉద్యోగా వ్యాపారాలు మునుపటి కన్నా బాగుంటాయి. నూతన విద్యావకాశాలు లాభిస్తాయి. ఈ రాశి విద్యార్థినీ, విద్యార్థులు సరస్వతీ స్తోత్రం పఠించుట మంచిది. ఇతరుల వ్యవహారాలలో జోక్యం చేసుకోకండి.

**తుల:** కార్యాలయంలో పని ఒత్తిడితో పాటు ప్రమోషన్ కూడా లభించే సూచనలున్నాయి. మీపై మీ శత్రువర్గం చేసే దుష్ప్రచారాలు పెద్దగా ప్రభావం చూపించవు. వ్యాపార పరంగా కొత్త వ్యూహాలు అవలంభిస్తారు. మిత్ర బృందాన్ని విస్తరింపజేస్తారు. క్రయవిక్రయాలు లాభసాటిగా సాగుతాయి. తొందరపాటు మాటల వల్ల నష్టపోయే సూచనలున్నాయి. సాధ్య మైనంత వరకు మౌనాన్ని వీడకండి. రాజకీయ నాయకులు, పలుకుబడి కలిగిన వ్యక్తులతో స్పర్థలు ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి. ఆర్థికంగా కుటుంబాభివృద్ధి బాగుంటుంది. మాసాంతంలో నూతన ఆర్థిక ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు. తద్వారా లాభపడతారు. ఆరావళి కుంకుమతో నిత్యం మహాలక్ష్మీదేవిని పూజించడం మంచిది.

**వృశ్చికం:** లాభం, నష్టం, ఆదాయం, వ్యయం, అన్నీ సరిసమానంగా ఉంటాయి. చిన్ననాటి స్నేహితులను, ఆత్మీయులను బంధుమిత్రులను కలుసుకొని కాలాన్ని ఆనందంగా గడుపుతారు. దీర్ఘకాలిక సమస్యలను కాలానికి వదిలివేస్తారు. వాహనాలు నడిపేటప్పుడు మెలకువలు అవసరమవుతాయి. మంచివనిపిస్తే ఇతరుల సలహాలు కూడా పాటించండి. దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు. తనఖా వస్తువులు విడిపిస్తారు. నిత్యం సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని అర్చించడం శుభప్రదం.

**ధనుస్సు:** ఈ రాశివారికి మాసాంతంలో ఎక్కువ అనుకూల ఫలితాలు వస్తాయి. వృత్తి, ఉద్యోగాల పరంగా స్థాయి చెప్పుకోదగిన రీతిలో పెరుగుతుంది. పుకారులను నమ్మి మోసపోవద్దు, బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరమవుతాయి. సోదర వర్గంతో మాటపట్టింపులు మాత్రం కొనసాగుతాయి. విద్యాపరంగా కృషి మరింతగా చేయవలసి వుంటుంది. పట్టుదలలోని పట్టు, విడుపులు అవసరమవుతాయి. కుటుంబ పురోభివృద్ధి బాగుంటుంది. నిత్యం దశరథాకృత శని స్తోత్రం పఠించండి మంచి జరుగుతుంది.

**మకరం:** ఈ రాశి వారికి ఈ మాసం ఆర్థికంగా బాగుంటుంది. నూతన వస్తు, వాహనాలు కొనుగోలు చేస్తారు. వ్యాపారం బాగుంటుంది. అధికంగా శ్రమించవలసి రావడం వలన ఆరోగ్యపరంగా కొంత ఇబ్బందికి గురిచేసే సూచనలున్నాయి. క్రయవిక్రయాలు వాయిదా వేయండి. ప్రతి పనిని స్వయంగా పర్యవేక్షించు కోవడం చెప్పదగిన సూచన. కుటుంబంలో ఐకమత్యత సాధించడానికి మీ వంతు కృషి చేస్తారు. నిత్యం శ్రీమహాలక్ష్మీదేవి పూజ చేయండి. మంచి జరుగుతుంది.

**కుంభం:** సమర్థతతో బాధ్యతలు నిర్వహిస్తారు. మీ ఆధ్వర్యంలో ఓ శుభకార్యాన్ని సఫలీకృతం చేస్తారు. మానసిక ప్రశాంతతకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. ముక్కుసూటితనంతో తంటాలు కొని తెచ్చుకోకుండా జాగ్రత్త వహించండి. ఎదుటివారు చెప్పేది ఆసాంతం వినండి ఆపై మీ నిర్ణయాన్ని తెల్పండి. క్రయవిక్రయాలు అనుకూలంగా ఉంటాయి. న

**మీనం:** కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆర్థికంగా అభివృద్ధిని సాధిస్తారు. పాత ఋణాలు చాలావరకూ తీరుస్తారు. వృత్తి, ఉద్యోగ వ్యాపారాలు సానుకూలంగా ఉంటాయి. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. వీసా, పాస్‌పోర్ట్ వంటి అంశాలు లాభిస్తాయి. తృప్తే విజయానికి మూలమని గుర్తించండి. ఆలస్యంగా కొన్ని నిజాలు తెలుసుకుంటారు. నిత్యం రుద్రకవచం పఠించండి. మంచి జరుగుతుంది.